క్లుప్తంగా

ఘన నివాళి

బొంరాస్‌పేట: పాత్రికేయుడు ఉప్పరి వెంకటయ్య పార్థీవ దేహానికి సోమవారం పలువురు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత తిరుపతి రెడ్డి మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా పత్రికా రంగంలో విలేకరిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. పార్టీ నాయకులు నర్సింలు గౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సింలు నాయుడు, బీఆర్‌ఎస్ మండల నాయకులు మహేందర్‌రెడ్డి, యాదగిరి, శేరి నారాయణ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, ప్రజాసంఘాల నాయకులు చంద్రయ్య, రత్నయ్య, పలువురు జర్నలిస్టులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అస్త్ర సన్యాసం..!

తాండూరు: లోక్‌సభ ఎన్నికలకు రెండు రోజుల ముందే బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల పోరులో అస్త్ర సన్యాసం చేసింది. పక్షం రోజుల నుంచి చెవేళ్ల పార్లమెంట్ పరిధిలో ఆ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం గులాబీ శ్రేణులంతా భారీగా ప్రచారం చేశారు. అయితే ముందస్తు సర్వేల ఆధారంగా బీఆర్‌ఎస్ ఎన్నికల రేసు నుంచి సైలెంట్ అయిందనే ప్రచారం జరుగుతోంది. పోలింగ్ మెనేజ్‌మెంట్ విషయంలో పార్టీ పెద్దల నుంచి సహకారం అందక పోవడంతో.. శ్రేణులపై ఒత్తిడి పెరిగిందని, దీంతో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం. అనంతరం సోమవారం బషీరాబాద్ మండలం ఇందర్‌చెడ్ గ్రామంలో సైలెట్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

బీఆర్‌ఎస్ ఓటు బ్యాంకు బీజేపీకే..

జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. అయితే ఓట్లు చీలితే కాంగ్రెస్ పార్టీకి మేలు చేకూరుతుందన్న ఉద్దేశంతో పార్టీ నియోజకవర్గ పెద్దలు.. పోలింగ్‌కు 48 గంటల ముందు సైలెంట్ అయ్యారు. దీంతో గులాబీ శ్రేణులు మెజార్టీ స్థాయిలో కమలం పార్టీకి ఓటు వేశారనే ప్రచారం లేకపోలేదు.

ప్రలోభాల పర్వం..

పోటాపోటీగా ఓటుకు నోటు పంపిణీ

తాండూరు: పార్లమెంటు ఎన్నికల్లో ప్రలోభాల పర్వం జోరుగా కొనసాగింది. పోటాపోటీగా ప్రధాన పార్టీల అభ్యర్థులు డబ్బు, మద్యం తదితర తాయిలాలు పంపిణీ చేశారు. చాపకింది నీరులా భారీగా పంపకాలు జరిగాయని, విషయం అధికారులు, ప్రత్యేక బృందాలకు తెలిసినా చూసీచూడనట్లుగా వ్యవహరించారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా.. గడిచిన నెల రోజుల వ్యవధిలో ప్రజలు తమ అవసరాల కోసం నగదును వెంట తీసుకెళ్లగా.. కోడ్ ఉల్లంఘించారని అధికారులు వాటిని సీజ్ చేసి ఇబ్బందులకు గురిచేశారని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయ నేతలు కోట్లాది రూపాయలు తరలించినా, పంపిణీ చేసినా వారిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇది అధికారుల పనితీరుకు నిదర్శమని వెల్లడించారు.

'తాండూరును వీడే ప్రసక్తే లేదు'

ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



తాండూరు: 'తాండూరు ప్రజలే నాకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చారు. అలాంటి వారిని వీడే ప్రసక్తే లేదు' అని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఓటు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా, మరో రెండు సార్లు మంత్రిగా నన్ను ఈ నియోజకవర్గ ఓటర్లు ఎన్నుకున్నారని తెలిపారు. అలాంటి ప్రజలను వీడి, మల్కాజిగిరికి పారిపోయాడని తనపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేశారని పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో నియోజకవర్గంలో పర్యటిస్తానని వెల్లడించారు.

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నిర్దవెళ్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కేశంపేట: దేశంలో సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించేందుకు సోమవారం ఆయన మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట, బైర్కాన్‌పల్లి, మంగళిగూడ, కొత్తపేట, కేశంపేట, బోధునంపల్లి, లేమామిడి, నిర్దవెళ్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్దవెళ్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ సరళిని పరిశీలిస్తే రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు అర్థమవుతోందన్నారు. ఆర్థిక నేరగాళ్లను బీజేపీ పోషిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య ముసుగులో నిధులను కొల్లగొట్టి 28 మంది విదేశాలకు పారిపోయారన్నారు. దేశంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సురేశ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, ఇబ్రహీం, మక్బూల్, అమేర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



తాండూరు టౌన్: తొలిసారి ఓటుహక్కు వినియోగించుకున్న సాయి లిఖిత



బొంరాస్‌పేట: మొదటిసారి ఓటు వేసిన యువతి



పరిగి: తొలిసారి ఓటు వేసిన యువతి



తాండూరు టౌన్‌లో.. ఓటు వేసిన వృద్ధుడు



తాండూరు టౌన్: చంటిపాపతో మహిళ



వికారాబాద్‌లో.. అడిషనల్ కలెక్టర్ రాహుల్‌శర్మ దంపతులు

పోటెత్తిన ఓటర్లు

ముగిసిన ఓట్ల పండుగ

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమాప్తం అయి.. 68శాతం పోలింగ్ నమోదయింది. వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ధారూరు మండలం అల్లిపూర్ గ్రామంలో సాంకేతిక లోపంతో ఈవీఎం మొరాయించి, గంటపాటు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోగా.. ఓటర్లు తమ వంతు వచ్చే వరకు ఓపిగ్గా ఉండి, హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా.. అర్హులందరూ ఓటు వేసేందుకు ఉత్సాహం చూపారు. వృద్ధులు, దివ్యాంగులతో పాటు, నూతనంగా ఓటు పొందిన యువతీయువకులు ఓటు వేసి, తమ ఆనందం వ్యక్తంచేశారు. కాగా.. ఓట్ల పండుగ ముగిసినప్పటికీ..అభ్యర్థుల భవితవ్యం ఓటింగ్ యంత్రాల్లో నిక్షిప్తమై ఉంది. ఇక మిగిలింది వారి అదృష్ట ఫలితాలు వెలువడటమే. అందుకు మరో మూడు వారాల పాటు వేచి చూడాల్సిందే మరి..

–సాక్షి, నెట్‌వర్క్



తాండూరు టౌన్ ప్రభుత్వ నంబర్ టు పాఠశాలలో బారులు తీరిన మహిళా ఓటర్లు



తాండూరు: ఇందర్‌చెడ్‌లో.. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, కుటుంబ సభ్యులు



దోమ: శివారెడ్డిపల్లిలో.. ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, కుటుంబీకులు



నవాబుపేట: చించల్‌పేటలో.. ఎమ్మెల్యే కాలె యాదయ్య కుటుంబ సభ్యులు



తాండూరు టౌన్ ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దంపతులు



దోమలో.. దివ్యాంగురాలు



పరిగిలో.. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి దపంతులు



కొడంగల్: మీర్జాపూర్‌లో.. మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి దంపతులు



తాండూరు టౌన్: ఓటు వేసిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, టీజేఎస్ కౌన్సిలర్



అనంతగిరి: వికారాబాద్ జెడ్పీ పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు



నవాబుపేట: పులమామిడిలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, భీంభరత్ తదితరులు



నవాబుపేట: ఆదర్శ పోలింగ్ కేంద్రంలో.. మహిళలు



కొడంగల్: ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తదితరులు



కొడంగల్: మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు



దౌల్తాబాద్‌లో.. యువత



కుల్కచర్ల: ముజాహిద్‌పూర్‌లో.. వృద్ధురాలు



వికారాబాద్‌లో.. చైర్‌పర్సన్ మంజుల దంపతులు, కుమారుడు



మోమిన్‌పేటలో.. ఓటు వేసిన దివ్యాంగుడు



పెద్దేముల్: కందనెల్లితండాలో..



తాండూరు టౌన్‌లో.. మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న దంపతులు



బంట్వారం: కోట్‌పల్లిలో..



అనంతగిరి: ధన్నారం కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డులు చూపిస్తున్న మహిళా ఓటర్లు



తాండూరు రూరల్: పర్వతాపూర్‌లో..



ధారూరు: అంతారంలో.. పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి తదితరులు



అనంతగిరి: సిరా గుర్తు చూపిస్తున్న ఓ కుటుంబం

ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం

- ఫలితం కోసం జూన్ 4 వరకు వేచి ఉండాల్సిందే

ఇబ్రహీంపట్నం: లోక్‌సభ ఎన్నికల సమరం సోమవారం ప్రశాంతంగా ముగిసింది. భువనగిరి లోక్‌సభ పరిధి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 66.5 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుకోగా.. ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తమైఉంది. కాంగ్రెస్ నుంచి చామల కిరణ్ కుమార్‌రెడ్డి, బీజేపీ నుంచి బూర నర్సయ్యగౌడ్, బీఆర్‌ఎస్ నుంచి క్యామ మల్లేశ్, సీపీఎం నుంచి ఎండీ జహంగీర్‌లు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు. అయితే కాంగ్రెస్, బీజేపీల మధ్యే హోరాహోరిగా పోరు సాగినట్లు పరిశీలకుల అభిప్రాయం. పోలింగ్ అనంతరం ఈవీఎం, వీవీప్యాడ్‌లను బందోబస్తు మధ్య ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలకు తరలించారు. ఇక్కడి నుంచి భువనగిరికి తీసుకెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు వరకు భద్రపరచనున్నారు

ఆమనగల్లులో..

ఆమనగల్లు: ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లో పోలింగ్ సజావుగా జరిగింది. ఆమనగల్లు మండలంలో 72.27 శాతం పోలింగ్ నమోదైంది.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో

అబ్దుల్లాపూర్‌మెట్: రెవెన్యూ మండలంలోని ఎన్నికలు ముగిశాయి. సాయంత్రం 5గంటల వరకు మండల వ్యాప్తంగా 60.22శాతం పోలింగ్ నమోదు అయ్యింది.



అనంతగిరి: వికారాబాద్ మెరినాట్స్ హైస్కూల్ రిసివింగ్ సెంటర్‌లో సోమవారం రాత్రి ఈవీఎంలను అప్పగిస్తున్న పోలింగ్ సిబ్బంది

బాధిత కుటుంబానికి చేయూత

కడ్తాల్: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన సుదర్శన్ ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం 1998–99 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్‌లో ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పూర్వ విద్యార్థులు డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా, అనిల్, నరేందర్, రఘునాథ్, సుజాత ఉన్నారు.

చామల గెలుపు ఖాయం

ఇబ్రహీంపట్నం: భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, పోలింగ్ శాతం తగ్గడంతో తనకెంత మెజార్టీ వస్తుందో ఇప్పుడే చెప్పలేనని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో జైలులో ఉన్న కుతూరు కవితను విడుదల చేయించేందుకు బీఆర్‌ఎస్‌ను బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేయమని బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీలు అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. వందరోజుల్లోనే రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పతనమైపోయిందన్నారు. తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధిస్తారని ఎమ్మెల్యే దీమా వ్యక్తం చేశారు.

ఎన్కెపల్లిలో మొరాయించిన ఈవీఎం



ఓటర్లను సముదాయిస్తున్న సీఐ పవన్‌కుమార్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది

భైఠాయించిన ఓటర్లు

మొయినాబాద్‌రూరల్: ఎన్కెపల్లి గ్రామంలో 142 పోలింగ్ బూత్‌లో పోలింగ్ ప్రక్రియ ఉదయం నుంచే ఈవీఎం మొరాయిస్తూ సాగింది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి.. ఓటు వేయడానికి కుటుంబ సభ్యులతో రాగా.. 15 నిమిషాల పాటు ఆ బూత్‌లోని ఈవీఎం మొరాయించింది. ఆ తరువాత అధికారులు ఈవీఎం సరిచేయగా, యథావిధిగా ఓటింగ్ కొనసాగింది. ఎంపీ రంజిత్ రెడ్డి ఓటు వేసిన ఈవీఎం మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు దాదాపు గంటన్నర సేపు నిలిచిపోయింది. దీంతో ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు అధిక సంఖ్యలో గుమిగూడడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్నికల సిబ్బంది పోలింగ్ బూత్‌కు చేరుకున్నారు. పరిస్థితిని గమనించారు. అధికారులు ఓటర్లను సముదాయించి, వేరే ఈవీఎంను ఏర్పాటు చేసి ఓటు వేయించారు. మొరాయించిన ఈవీఎంలో 525 ఓట్లు పోలైనట్లు అక్కడ ఉన్న ఏజెంట్లతో పాటు నాయకులకు తెలిపారు. దీనిని యథావిధిగా సీల్ చేసి పంపుతామని సూచించారు. దీంతో గంటన్నర నిలిచిపోయిన ఓటరు ప్రక్రియ కొనసాగింది.

సత్తాచాటిన విద్యార్థులు

కడ్తాల్: సీబీఎస్ఈ ఇంటర్, ఎస్ఎస్‌సీ ఫలితాల్లో మండల కేంద్రంలోని ఫార్చ్యున్ సీనియర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి సోమవారం తెలిపారు. పదో తరగతిలో హర్షిక 561/600 సాధించి ప్రథమ స్థానంలో నిలవగా.. ఇంటర్ ద్వితీయంలో రోహిత్ 423/500 సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు.